# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక





## ఆ హామీని నిలబెట్టుకోలేకపోయా

తాను ఇచ్చిన ఒక కీలక ఎన్నికల హామీని నెరవేర్చడంలో విఫలమయ్యానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా అంగీకరించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపలేకపోయానని, అది తాను ఎదుర్కొన్న సమస్యల్లోకెల్లా అత్యంత కఠినమైనదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో కాంగ్రెస్ సభ్యులతో ఏర్పాటు


సూర్యాపేట | ఆదివారం | 07-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:172 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### గంగమ్మ ఒడికి ఖైరతాబాద్

# గణనాథుడు

- ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం
- హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు
- భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం
- భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు

**హైదరాబాద్, సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం)**
హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

### భారత్, అమెరికా దేశాలు ఉజ్వల భవిష్యత్తు దిశగా

# పయనిస్తున్నాయి

**మోదీ గొప్ప ప్రధాని అంటూనే, ఆయన చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్**

- తన గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందన
- మోదీతో స్నేహం ఎప్పటికీ కొనసాగుతుందని వ్యాఖ్య
- ట్రంప్ సానుకూల దృక్పథాన్ని అభినందించిన మోదీ
- భారత్, అమెరికా దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయి
- ఇరు దేశాల నేతల మధ్య జరిగిన ఈ సంభాషణ, అంతర్జాతీయ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది



**సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం)**
భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు మోదీని గొప్ప ప్రధానమంత్రి అంటూ ప్రశంసించిన ఆయన, అదే సమయంలో ఆయన తీసుకుంటున్న కొన్ని చర్యల పట్ల తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హుందాగా స్పందించారు. వివరాల్లోకి వెళితే, భారత్-అమెరికా సంబంధాలపై ట్రంప్ మాట్లాడుతూ, "ఇరు దేశాల మధ్య ఒక ప్రత్యేకమైన బంధం ఉంది. దీనిపై ఎటువంటి ఆందోళన అవసరం లేదు. కొన్ని కొన్ని సందర్భాల్లో మాత్రమే మా మధ్య భేదాభిప్రాయాలు వస్తాయి. ప్రధాని మోదీతో నా స్నేహం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. అయితే, "మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు" అని పేర్కొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారు. ట్రంప్ అభిప్రాయాలను, రెండు దేశాల మధ్య సంబంధాల పట్ల ఆయనకున్న సానుకూల దృక్పథాన్ని తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. భారత్, అమెరికా దేశాలు ఉజ్వల భవిష్యత్తు దిశగా పయనిస్తున్నాయని, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయని మోదీ పేర్కొన్నారు.

### ఆసియా కప్‌లో

# భారత్ ఆధిపత్యం

- ఈ నెల 9న దుబాయ్‌లో ప్రారంభంకానున్న ఆసియా కప్
- అత్యధికంగా 8 సార్లు టైటిల్ గెలిచి అగ్రస్థానంలో భారత్
- వరుసగా మూడుసార్లు టైటిల్ నెగ్గిన ఏకైక జట్టుగా టీమిండియా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం)**
ఆసియా కప్ టోర్నమెంట్ మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుండగా, ఈ మెగా ఈవెంట్‌లో టీమిండియా నెలకొల్పిన కొన్ని రికార్డులు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. టోర్నీ చరిత్రను పరిశీలిస్తే, భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. దుబాయ్ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఈ టీ20 సమరం మొదలుకానుంది. ఇప్పటివరకు 16 ఎడిషన్లు పూర్తి చేసుకున్న ఈ టోర్నీలో భారత్ అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచింది. ఏకంగా 8 సార్లు ఛాంపియన్‌గా అవతరించింది.





### అమెరికా ఒత్తిడిని

# పట్టించుకోం

- రష్యా నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తామని స్పష్టం చేసిన కేంద్రం
- దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయన్న నిర్మలా సీతారామన్
- ధర, రవాణా సౌకర్యాలే మాకు ముఖ్యమని వెల్లడి
- ఓ ప్రైవేట్ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం)**
రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిళ్లకు భారత్ తలొగ్గే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం స్పష్టం చేశారు. కేవలం దేశ ప్రయోజనాలను, అవసరాలను దృష్టిలో ఉంచుకునే తమ నిర్ణయాలు ఉంటాయని ఆమె తేల్చిచెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తామని కుండబద్దలు కొట్టారు.

### హైదరాబాద్‌లో రెండు రోజుల నీటి సరఫరాకు

# అంతరాయం

- సెప్టెంబర్ 9 ఉదయం 6 నుంచి 11వ తేదీ ఉదయం 6 వరకు బంద్
- గోదావరి పంపింగ్ స్టేషన్లలో మరమ్మతు పనులే కారణం
- మల్లారం, ముర్మూర్, కొండపాక వద్ద పంపింగ్ మెయిన్ షట్‌డౌన్



**హైదరాబాద్, సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం)**
హైదరాబాద్ నగర ప్రజలకు జలమండలి ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. నగరంలోని పలు ప్రాంతాలకు 48 గంటల పాటు మంచినీటి సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని వెల్లడించారు.

### ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ

# నెరవేర్చుతున్నాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



- అభివృద్ధి, సంక్షేమం రెండింటిని జోడెద్దులా ముందుకు తీసుకువెళతున్నాం
- గత పాలకులు రాష్ట్రం పై 8.19 లక్షల కోట్ల అప్పులు మిగిలిపోయారు

**వనపర్తి, సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం):**
గత పాలకులు 10 సంవత్సరాల్లో 8.19 లక్షల కోట్ల అప్పు భారం చేసి వెళ్లినప్పటికీ ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను నెరవేర్చుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తుది మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం పైన ఇన్ని అప్పులు ఉన్నా ప్రతి నెల చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళు తున్నామని చెప్పారు.

### హైదరాబాద్ కేంద్రంగా భారీ

# డ్రగ్స్ రాకెట్

- చర్లపల్లి ఫ్యాక్టరీపై ముంబై పోలీసుల మెరుపుదాడి
- రూ. 12,000 కోట్ల విలువైన మెఫెడ్రోన్ స్వాధీనం
- ఫ్యాక్టరీ యజమాని సహా 12 మంది అరెస్ట్

**హైదరాబాద్, సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం)**
హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా నడుస్తున్న అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను ముంబై పోలీసులు ఛేదించారు. ఓ రసాయన ఫ్యాక్టరీ ముసుగులో మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న ఈ ముఠా గుట్టును రట్టు చేసి, సుమారు రూ. 12,000 కోట్ల విలువైన ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్‌ను, ముడి రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రకు చెందిన మీరా-భయందర్, వసాయి-విరార్ పోలీసులు కొన్నాళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢచారులను రంగంలోకి దించి వారాల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించారు.



# జగన్ తెచ్చిన కాలేజీలను అమ్మేస్తున్నారు

- జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వం చంపేస్తోందన్న రజని
- కాలేజీల ప్రైవేటీకరణ వెనుక పెద్ద స్కాం దాగి ఉందని ఆరోపణ
- పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారని విమర్శ



**అమరావతి, సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం)**
జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, వాటి ప్రైవేటీకరణ వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందని మాజీ ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యాన్ని, వైద్య విద్యను దూరం చేసేందుకే ఈ కుట్ర పన్నుతున్నారని ఆమె విమర్శించారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, అనుబంధ ఆసుపత్రి ఉండాలన్న గొప్ప లక్ష్యంతో జగన్ ఈ కాలేజీలను ప్రారంభించారని రజని గుర్తుచేశారు

### కోడిగుడ్ల ఉత్పత్తిలో

# ఏపీ టాప్

- ఏపీలో 25 లక్షల కుటుంబాలకు పశుపోషణే జీవనాధారం
- కోడిగుడ్ల ఉత్పత్తిలో దేశంలోనే రాష్ట్రానికి మొదటి స్థానం

**అమరావతి, సెప్టెంబర్06, (నిజం చెప్తుతాం)**
ఏపీలో పశుసంవర్ధక రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తోందని, సుమారు 25 లక్షల కుటుంబాలకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తోందని పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ టీ. దామోదర్ నాయుడు వెల్లడించారు. కోడిగుడ్ల ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని తన కార్యాలయంలో నిన్న ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో (జీఎస్‌డీపీ) పశుసంపద రంగం వాటా 12.17 శాతంగా ఉందని, దీని ద్వారా ఏకంగా రూ.1.61 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతోందని దామోదర్ నాయుడు వివరించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ పుస్తక పఠన దినోత్సవం

కాకినాడ, సెప్టెంబర్ 6 (నిజం ప్రతినిధి): స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పుస్తక పఠన దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ పుస్తక పఠన దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "పుస్తకాలు జ్ఞానాన్ని పెంచుతాయని, కొత్త విషయాలు నేర్చుకోవడానికి సహాయపడతాయని తెలిపారు. గొప్ప లక్ష్యాలు సాధించాలంటే పుస్తక పఠనం తప్పనిసరి అని అన్నారు. జాతీయ పుస్తక పఠన దినోత్సవం ( నేషనల్ రీడ్ ఏ బుక్ డే) సెప్టెంబర్ 6న జరుపుకుంటారని, ఈ రోజున పుస్తకాలు చదవడాన్ని ప్రోత్సహిస్తారని. ఈ దినోత్సవం అక్షరాస్యతను ప్రోత్సహించడానికి మరియు ప్రజలలో చదివే అలవాటును పెంపొందించడానికి సహాయపడుతుందనిరోజువారీ జీవితంలో, సాంకేతిక పరిజ్ఞానం నుండి దూరంగా ఉండి, పుస్తకాలు చదవడానికి ఈ రోజు ఒక అవకాశాన్ని అందిస్తుందని అన్నారు.ఆదిత్య




గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు చదువుతున్న విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లైబ్రేరియన్ ఎస్వీఆర్ ప్రభాకర్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టీ తేజేశ్వరరావు, విద్యార్థులు అభినందించారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన వివిధ పార్టీ నాయకులు

నాగారం సెప్టెంబర్ 06. నిజం చెపుతాం నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో మాజి ఉపసర్పంచ్ ఎర్ర నరేష్ తండ్రి ఎర్ర ఎల్లయ్య మరణించగా ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు కల్లెట్టపల్లి ఉప్పలయ్య, మాజీ ఎంపిటిసి జంపాల శోభ రాజు, సతీష్, ముదిగొండ లాజరు, తిగుళ్ల యాదగిరి, పద్మయ్య,సుధాకర్, ఫణిగిరి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, బత్తుల కరుణాకర్, పిఏసిఎస్ డైరెక్టర్ సత్తయ్య, శేఖర్ రెడ్డి, యాట భాస్కర్, మందుల వెంకన్న, మల్లేష్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకులు తదితరులు, పాల్గొన్నారు





# టీడీపీ సీనియర్ నేత ఎస్.కె.ఎన్. ప్రసాద్.మృతి పట్ల టీడీపీ పార్టీ తీవ్ర సంతాపం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 6 నిజం చెపుతాంన్యూస్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎస్.కె.ఎన్. మూర్తి గారి ఆకస్మిక మృతి పట్ల టీడీపీ పార్టీ తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివి. మూర్తి పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేశారు. క్లిష్ట సమయాల్లో కూడా పార్టీకి అండగా నిలిచి, కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు. పార్టీ ఎల్లప్పుడూ ఆయన సేవలను గుర్తుంచుకుంటుంది.ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ అడక్ కమిటీ సభ్యులు షేక్ అలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్లూరి హరిబాబు సయ్యద్ రఫీ చిలక రాజు లింగయ్య. కోల శ్రీనివాస్ గౌడ్. ఆత్మకూరి



రమేష్. షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ వాసవి వనిత లెజెండ్ ఆధ్వర్యంలో విలేకరులకు ఘనంగా సన్మాన కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 6 నిజం చెపుతాం న్యూస్ వాసవి క్లబ్ %ం% వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి సత్రము నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ %ం% జిల్లా ఆర్యవైశ్య సంఘం వారి ఆదేశాల ప్రకారం జర్నలిస్టు డే సందర్భంగా విలేకరులు సన్మానించడం జరుగుతు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు మరియు పేరూరి అశోక్ బచ్చు రామారావు వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీ రాణి ప్రధాన కార్యదర్శి ప్రవళిక ప్రవళిక హరీష్ జెసిఉప్పల రామ్ నరేష్ పోలిశెట్టి నరసింహారావు ఓరుగంటి నాగేశ్వరరావు దాస నాగేశ్వరావు వరగాని శ్రీనివాసరావు కొండలరావు మురళి పెండ్యాల నాని స్వామి గోపి ఉప్పలంచు సతీషు స్వామి గోపి గణేష్ బూరుగు శీను మట్టపల్లి శ్రీమన్నారాయణ చంద్రం ఎల్ ఐ సి ఆరేటి వెంకటలక్ష్మి జర్నలిస్టు డే సందర్భంగా దాత పేరూరి అశోక్ కుమార్ %ం% జ్యోతి కూలర్



12000/ రూపాయల విలువ గలది ఆఫీస్ కి విలేకరులకి బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమానికి విలేకరులు కోళ్ల నాగేశ్వరావు ఉషశ్రీ బండి నాగేశ్వరావు అంజి శ్రీనివాసరావు చారి తేజ రాంప్రసాద్ వెంకటేష విశాఖ తదితరులు పాల్గొన్నారు

# ఒకటో వార్డులో వనమోత్సవ కార్యక్రమం

**- చెట్ల మొక్కలను నాటిన మున్సిపల్ అధికారులు.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 6/నిజం చెపుతాం న్యూస్:మున్సిపాలిటీలోని వంద రోజుల ప్రోగ్రాం కార్యక్రమంలో 97 వ రోజు ప్రొగ్రాం లో భాగంగా 06.09.2025 శనివారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 01వ వార్డులో తడి చెత్త పొడి చెత్త మీద అవగాహన ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %ం% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి దోమల వ్యాప్తి చెందకుండా ఇండ్లలో వీధులలో డ్రైనేజ్ వెంబడి స్ప్రేయింగ్ చేయడం జరిగినది ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 01 వ వార్డులో రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు సి ఐ జీ గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా, ఆర్ పి లు సర్వే నిర్వహించటం జరిగినది. 01వ వార్డులో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా



1వ వార్డులో రోడ్డుకి ఇరువైపుల మొక్కలు నాటడం జరిగినది 8వ వార్డులో మొక్కలకు నీళ్ళు పెట్టడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా, ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమభవన సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆసియా కప్‌లో స్పాన్సర్ లోగో లేని జెర్సీలతో టీమిండియా...

ఆసియా కప్ టోర్నీకి సమయం దగ్గరపడింది. అయితే, ఈ మెగా ఈవెంట్‌లో టీమిండియా ఆటగాళ్లు స్పాన్సర్‌షిప్ లేకుండానే మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ టోర్నీలో ఆడే భారత జట్టు జెర్సీపై ఎలాంటి ప్రధాన స్పాన్సర్ పేరు కనిపించదు. కొత్త స్పాన్సర్ ఎంపిక ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడమే ఇందుకు ప్రధాన కారణం.

# కోదండ రామాలయంలోవైభవంగా గణేష్ శోభాయాత్ర

**- లడ్డు 50,016 రూపాయలకుదక్కించుకున్న**
**- "వంగలా రవీంద్ర చారి."**

నేరేడుచర్ల,సెప్టెంబర్ 6 /నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో గత 11 రోజులుగా నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో ముగింపు రోజైన శనివారం వైభవంగా గణేష్ శోభాయాత్రను నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా ముగింపు పూజ నిర్వహించారు, నవరాత్రుల సందర్భంగా నిత్య పూజలు అందుకున్న వెండి గణపతి విగ్రహాన్ని ఎర్ సింగ్ నవీన్ జాహ్నవి దంపతులు 50516 రూపాయలకు, లడ్డు వంగాల రవీంద్ర చారి50016 రూపాయలకు, ఊరేగింపు ప్రారంభ తొలి కొబ్బరికాయ రాచకొండ రామచంద్రరావు 10516 రూపాయలకు, తొలి బిందె చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి 2516 రూపాయలకు దక్కించుకోగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని పూలమాలలతో సన్మానించారు, అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై గణపతిని ఏర్పరచి మేళ తాళాలతో, కోలాట ప్రదర్శనలతో, మహిళల నృత్యాలతొ జై గణేశాజై జై గణేశా నినాదాలు చేస్తూ భక్తి పారవశ్యంతో పరవశించి వీధి వీధినా ఊరేగించి అనంతరం సాగర్ కాలువలో నిమజ్జనం చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, పులిజాల వెంకటరమణారావు, నాగండ్ల శ్రీధర్,ఉ



ప్పల కృపాకర్, తాటికొండ వెంకటరెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, గొల్ల సుధాకర్, జెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి సైదయ్య, భరత్, కత్తి సుధాకర్ రెడ్డి, రమావత్ పాండు నాయక్ మల్ల వెంకట రమణారెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణపోలిశెట్టివెంకటేశ్వర్లు,పానుగోటిజంగారావువెంగళరావు, మద్రు శ్రీనివాసరావు, కట్ట గణేష్ రెడ్డి, తాళ్లసురేష్ రెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, కొనతం నారాయణరెడ్డి, అమర్ లింగం, జగిని సురేష్, కొనతంసీతారాం రెడ్డి, కుంకు చిన్నయ్య, వల్లభనేని మాధవరావు, కొణతం నాగిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మాశెట్టి మోహన్, నాగండ్ల వెంకటేశ్వరరావు, గురువయ్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాణి పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవము

నేరేడుచర్ల,సెప్టెంబర్ 6/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండల కేంద్రంలోని స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతి, దేశ రెండవ రాష్ట్రపతి, ఉత్తమ ఉపాధ్యాయులైన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన, సెప్టెంబరు 05 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఆయా తరగతి విద్యార్థులు శాలువాలు బొకేలు మొమెంటులతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొనత%శీ%. సీతారాంరెడ్డి ఎంబీఏ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమ వుతుందని విద్యార్థులందరూ ఉన్నత విలువలు కలిగి, ఉత్తమ పౌరులుగా ఎదిగి, కుటుంబానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బురద మయంగా మారిన సీసీ రోడ్డు

**- వాటర్ ట్యాంక్ నుంచి లీకేజ్ అయిన పైపులు.**
**- రోడ్డుపై ప్రవహిస్తున్న వాటర్ ట్యాంక్ నీరు.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 6/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శనివారం శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి దేవాలయం పక్కన ఉన్నటువంటి సిసి రోడ్డు బురద మయంగా మారిన సీసీ రోడ్డు మారింది.గుడి పక్కన పైప్ లైన్లు పగిలి వృధాగా పోతున్న వాటర్ . భారీ వాహనాలు తిరిగి పైప్ లైన్లు పగలడంతో ఆ వాటర్ మొత్తం సీసీ రోడ్డుపై వచ్చి చిత్తడి చిత్తడిగా మారింది అధికారులు స్పందించి పైప్లైన్ బాగు చేయించు రోడ్డుపై



బురద లేకుండా చేయగలరని ఆ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - భారాసలోని సంక్షోభాలు తొలిగిపోవాలని వేడుకోలు,ఇలాంటివి ఎన్నో చూసిన చరిత్ర బీఆర్ఎస్ ది,కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ డైరెక్షన్ లో పోరాటానికి క్యాడర్ సిద్ధం, రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం,ఇవన్నీ కాంగ్రెస్ చేస్తున్న కుట్రలో భాగమే -రవీందర్ యాదవ్.



శేరిలింగంపల్లి యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారిని ఉదయం ప్రత్యేకంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబంతో కలిసి తిరుమల వెళ్లిన ఆయన.. శ్రీవారిని తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లుగా వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వరుణుడు శాంతించేలా చూడాలని వేడుకున్నట్లుగా తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ఇలాంటి ఎన్నో సంక్షోభాలను చూసిందని వెల్లడించారు. త్వరలోనే మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రగతిని చూశామని, రానున్న రోజుల్లో భారాసను అధికారంలోకి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అధినేత కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డైరెక్షన్ లో కార్యకర్తలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలో భాగంగా జరుగుతున్నట్లుగా అభిప్రాయపడ్డారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

# తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి

**- ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి.**

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. తెలంగాణకు నూతన విద్య విధానం కావాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ శిల్పకళా వేదికలో ఉపాధ్యాయుల దినోత్సవం ను పురస్కరించుకుని గురుపూజోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార మరియు పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ ప్రజా వ్యవహారాల సలహాదారులు కే కేశవ రావు, గౌరవ ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి,విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,





విద్యాశాఖ సంబంధిత అధికారులు, ప్రముఖులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్.. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వలన మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూతపడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్లు గత పది ఏళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి సిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి హామీ డబ్బుల కోసం.. కూలీల ఎదురుచూపు...





**- కష్టానికి నెలలు గడిచిన.. డబ్బులు అందని దుస్థితి..**

**-కాళ్లు అరిగేలా బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు..**

. చర్ల సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎన్డీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడంతో పాటు కూలీల కనీస వేతనాన్నిరూ 300 నుండి రూ307 వరకు పెంచి ఇవ్వడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీంతోపాటు కూలీలకు పనుల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే వారికి ప్రధానమంత్రి సురక్ష సమృద్ధి యోజన బీమా పథకం ప్రవేశపెట్టింది.. గ్రామాల్లో ఎండాకాలం ఉపాధి పనులకు ఎక్కువ శాతం పేద ప్రజలే పనులకు వెళ్తున్నారు కష్టపడి పనిచేసిన ఉపాధి హామీ కూలీలకు వార వారం కనీస వేతనం చెల్లించాల్సి ఉంది కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కూలి డబ్బులు చెల్లించని దుస్థితి ఏర్పడింది తమ కష్ట ఫలాన్ని పొందడానికి కళ్ళు కాయలు కాస్తు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది రెక్కాడితే డొక్కాడని గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే కూలీలు పూట గడవని పరిస్థితి తో నానా ఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు కనీస వేతనం చెల్లించే విషయంలో అధికారులు సరైన సమాధానం కూడా చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. దూర ప్రాంతాలకు వలస కూలి పనులకు వెళ్లకుండా ఇష్టపడి గ్రామాల్లోని ఉపాధి కూలి పనులు చేస్తే ఆ డబ్బులు అందకపోవటంతో కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఉపాధి కూలీలు తమ డబ్బులు ఎప్పుడు పడతాయని అధికారులను అడిగితే సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొంది అంటూ ఆరోపిస్తున్నారు. తమ కష్ట ఫలాన్ని పొందేందుకు కూలీలు వారి ఖాతా బ్యాంకుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లుల వేతనాలు చెల్లించాలని గ్రామీణ ఉపాధి హామీ కూలీలు వేడుకుంటున్నారు.

# టీ పీసీ సీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవి కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ సెప్టెంబర్ 6( నిజం చెపుతాం)పటిష్టమైన నాయకత్వంతో, అకుంఠిత దీక్షాదక్షతలతో, మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకున్న ప్రజా నాయకుడు, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం రవికుమార్, పీసీసీ జనరల్ సెక్రెటరీ కొమురయ్య, సత్యనారాయణమూర్తి, పింగళి ప్రసాద్ ప్రసాద్ యాదవ్,పాషా తదితరులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన నాటి నుంచి నేటి వరకు పార్టీలోని అన్ని వర్గాల నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ సరియైన న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంలో ముందుంటూ అందరికీ సానుకూలంగా వ్యవహరిస్తున్న మహేష్ గౌడ్ అధిష్టాన వర్గం మన్ననలు అభినందనీయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఎనలేని కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కు బీసీ వర్గాలు అండగా ఉంటాయని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు మహేష్ గౌడ్ చేస్తున్న కృషి ఎనలేని అన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో లడ్డు వేలంలో 3.45 మూడు లక్షల వేల రూపాయలు పలికిన గణేష్ లడ్డు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం) ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద 11 రోజులు విశిష్ట పూజలందుకున్న గణేష్ లడ్డు వేలం పాటలో 3 లక్షల 45 వేలకు లేఔట్ లోని ఆరంజ్ ఆర్ద అపార్ట్మెంట్ వాసులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ వాసులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## బిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలోఘనంగా

# ఉప్పల్ భరత్ నగర్ వినాయక నిమజ్జనం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 5 ( నిజం చెపుతాం ఫుల్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ భరత్ నగర్ లో బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భరత్ నగర్ శ్రీ గణపతి ఉత్సవాలను నవరాత్రులు పూజలు సంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిపి శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ఉప్పల్ నల్లచెరువు దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేక వినాయక



కొలనులో నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా పిల్లి నాగరాజు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే గణనాథుడు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశామన్నారు ఈ గణపతి పూజలో పాల్గొన్న ప్రతి ఒక్క భక్తులకు సహకరించిన మిత్రులకు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు

# ఘనంగా గణనాథతునీ గంగమ్మ ఒడిలోకి చేర్చుతున్న నారాయణపేట ప్రజలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 ( నిజం చెపుతాం) తొమ్మిది రోజుల నుండి పూజలు అందుకున్న గణనాథుని శుక్రవారం రాత్రి నుండి శనివారం వరకు మహా పూజలు చేసి గంగమ్మ ఒడిలోకి పంపుతున్న నేటి ప్రజలు శుక్రవారం రాత్రి నుండి అందంగా గణనాథుని ముస్తాబు చేసి నారాయణపేట లోని గణేష్ మార్పు గుండా విహరించి కొండారెడ్డి పల్లి చెరువు లో గణనాథుని నిమజ్జనం



చేస్తున్నారు. శుక్రవారం రాత్రి నుండి వందలాది విగ్రహాలను గణేష్ మార్గ విహరించి చివరకు కొండారెడ్డి పల్లి చెరువుకు నిమజ్జనం చేస్తారు. ఈ ఉత్సవాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండే%ని% కాక బాంబే ,పూణే ,హైదరాబాద్ నుండి కూడా ప్రజలు ఈ ఉత్సవాన్ని చూడడానికి తరలివస్తారు. అందుకొరకు నారాయణపేట గణేష్ నిమజ్జనం అనేది ఒక ప్రత్యేక స్థానాన్ని చోటు చేసుకునేది. ఈ ఉత్సవానికి పోలీసు , రెవెన్యూ , మున్సిపాలిటీ మరియు మెడికల్ సిబ్బంది అహర్నిశలు పని చేస్తున్నది.

# బోప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో వినాయక నిమజ్జనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 6( నిజం చెపుతాం) ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ భగయత్ లో స్వయంభుగా వెలసిన బొప్పున చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో వినాయక చతుర్దశి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని ఘనంగా పూజలు చేసి



అనంత చతుర్దశి సందర్భంగా శనివారం వినాయకుని నిమజ్జనం ఘనంగా నల్ల చెరువు దగ్గర ఏర్పాటు చేసిన కొలనులో జరిపించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ షామీర్పేట్ రాకేష్ రెడ్డి కంచ మీది శివయ్య కమ్మ లక్ష్మణ్ అమీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ మర్పడగ రమాకాంత్ రెడ్డి పూజల ప్రభాకర్ చింతల నరసింహారెడ్డి రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ మినీ శిల్పరామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ప్రేరణ ప్రతిభ డాన్స్ ఇన్స్టిట్యూట్ గురువు కుమారి అమీ కుమార్ గారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఓం గణనాదయ, బ్రహ్మాంజలి, దేవా దేవం భజే, వార వీణ , ముందుక శబ్దం, దేవి శక్తి, స్వరపల్లవి, హిందువుల తిల్లాన, మంగళం అంశాలను కళాకారులూ నయోనికా, సంహిత, హర్షిని, లహరి, జాన్వీ, కృష్ణ, ఇషాని, శివాని, ఐశ్వర్య, తేజు, రిషిక, హిందుజా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# ఉమ్మడి నిజాంసాగర్ మండలం లో సంక్షేమ పథకాలు పంపిణీ కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 06 ఉమ్మడి నిజాంసాగర్ మండల కేంద్రంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేతుల మీదుగా సంక్షేమ పథకాలను పంపిణీ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు చేతుల మీదుగా మరియు పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ శనివారం రోజున నిజాంసాగర్ మండలంలో అందించడం జరిగింది లబ్ధిదారుల పేర్లు మంగళూరు లొద్ద అంజవ్వ నాయకిని సాయవ్వ మరియు ఈ కార్యక్రమంలో మంగళూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాకలి సాయిలు చంపేట్ సొసైటీ డైరెక్టర్లు జింక భూమయ్య విట్టల్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ దత్తు మరియు మంగళూరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు




# విద్యుత్తు లైన్ల పాడిగింపుకు, కొత్త స్తంభాల ఏర్పాటుకు స్థల పరిశీలన...

**- బోనకల్ స్టేషన్ ఏరియాలో పలు ప్రాంతాలలో ఇబ్బందిని విద్యుత్ శాఖ అధికారులకు వివరించిన చేబ్రోలు**

బోనకల్ సెప్టెంబర్ 6 నిజం చెపుతాం బోనకల్ స్టేషన్,దర్గా, స్మశాన వాటిక రోడ్డు, గురుకుల పాఠశాల వెనుక తదితర ప్రాంతాలలో విద్యుత్ లైన్ పొడిగింపు, స్తంభాల ఏర్పాటుకు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి మేరకు బోనకల్ విద్యుత్




శాఖ ఏఈ లిమనోహర్లిఅవసరమైన ప్రాంతాలను పరిశీలించారు. త్వరలో ఈ పనులు ప్రారంభిస్తాము అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వెంకటనరసయ్య, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు వై హేమూన్, నాయకులు కొండ,బేడి, బుడగ జంగం మండల అధ్యక్షుడు శ్రీ పాటి నాగరాజు, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గంగరాజు, ఇండ్ల నాని తదితరులు పాల్గొన్నారు

# నారాయణపేట గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో అపశృతి

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనోత్సవం లో అపశృతి జరిగినది నారాయణపేట మున్సిపాలిటి మంచినీటి సరఫరా విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న బురుడు వాడి వాసి ఎస్ శేఖర్ గుండెపోటుతో మృతి చెందారు . నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా నృత్యాలు చేస్తూ ఉండగా అనుకోకుండా క్రింద పడినాడు విషయాన్ని గమనించిన స్థానికులు తేర్కొన్నప్పటికీ పరిస్థితి విషమించింది దీంతో శేఖర్ మృతి చెందారు తెలిసింది. గుండెపోటుకు గురైన విషయాన్ని గమనించిన స్థానిక ఎస్సై ఏ వెంకటేశ్వర్లు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ తర్వాత స్థానిక ఎస్ఐ సిపిఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతదేహాన్ని ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శేఖర్ గుండెపోటుకు ప్రధాన కారణం మద్యం అధికంగా సేవించడం అని తెలిసినది.



# సుందరయ్య నగర్‌లో మహా అన్నదాన కార్యక్రమం



**-్నసుందరయ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 6 : (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రతినిధి:మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్‌లో శ్రావణ శనివారం సందర్భంగా స్థానిక యువకుల ఆధ్వర్యంలో మహా



అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొని స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సామాజిక సేవలో భాగంగా ప్రతి ఏడాది శ్రావణ మాసంలో విశేషమైన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, భక్తుల సహకారంతో ముందుకూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా ముువ్వా జన్మదిన వేడుకలు

కల్లూరు, సెప్టెంబర్06(నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ చైర్మన్ మువ్వ విజయబాబు జన్మదిన వేడుకలు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కల్లూరు మెయిన్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. భారీ కేక కట్ చేసి, టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి పండుగల నిర్వహించారు. ఈ సందర్భంగా కాటేపల్లి మాట్లాడుతూ మువ్వా అన్న జన్మదిన వేడుకలు నిర్వహించడం నా అదృష్టమని, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించామని, అనివార్య కారణాలవల్ల కుట్టు మిషన్ల పంపిణీ వాయిదా వేయడం జరిగిందని, త్వరలోనే పంపిణీ చేస్తామని అన్నారు.మువ్వ విజయన్న ఇలాంటి పుట్టినరోజు లు మారెన్నో జరుపుకోవాలని భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో టెలికాం డైరెక్టర్ యాస వెంకటేశ్వర్లు, కర్నాటి అప్పిరెడ్డి, ఎస్ కె సుభాని,నాగరాజు, కొత్తపల్లి వీరేందర్,



సంగెపు గోపి,ఆదూరి కిరణ్ ,మతిపోగు ముఖేష్,కాంగ్రెస్ పార్టీనాయకులు,పొంగులేటి, మువ్వ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ దాతని సన్మానించిన తేజాపూర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు...

నేరడిగొండ సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం ) గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేరడిగొండ మండలంలోని తేజాపూర్ లో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి గారిని (వినాయకుడి విగ్రహ దాత)ను సన్మానించారు అనంతరం విందు భోజనంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా బద్దం పోతరెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో యువత నిమజ్జనం జరుపుకోవాలని డీజీలు వాడకుండా బజా భజంత్రీలతో గణేశుని ఊరేగింపులు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో తేజాపూర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొనారు



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఇచ్చోడ సెప్టెంబర్ 06,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని శనివారం ఎంజేపి నర్సాపూర్ గ్రామంలో బాలుర విద్యార్థులు ఉపాధ్యాయులు గా, మారి తరగతి లలో విద్యాబోధన జరిపినా తర్వాత తమ స్వీయ అనుభవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులతో పంచుకొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులలను ఘనంగా సన్మానించారు. పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రత్నపురం నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్య యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమాజికభివృద్ధి లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- ఉపాధ్యాయులను సన్మానించిన బ్లూ భీమ్ యూత్**
**- అన్ని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**
**- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

తలమడుగు సెప్టెంబర్ 06 ( నిజం చెపుతాం ప్రతినిధి): ప్రతి ఒక్క విద్యార్థి మీ ఎదుగుదలకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువద్దని బ్లూ భీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ అన్నారు శనివారం రోజు ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి బ్లూ భీమ్ యూత్ సభ్యులు మరియు జిల్లా మాల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నేతల గంగన్న హాజరయ్యారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా జిల్లా కలెక్టర్ డీఈవో చేతుల మీదుగా అవార్డు అందుకున్న జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు రాజేందర్ ను శాలువాతో సత్కరించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఎంఈఓ వెంకట్ రావు తో పాటు ఉపాధ్యాయులందరినీ శాలువాతో సత్కరించి వారి సేవలను యూత్ సభ్యులు కొనియాడారు ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులను సైతం శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నేతుల గంగన్న బ్లూ భీమ్ యూత్




అధ్యక్షులు ప్రేమేందర్ సభ్యులు అఖిలేష్ ప్రవీణ్ అశోక్ రాజు వినయ్ ఉపేందర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం...**

కజ్జర్ల ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులచే ఘనంగా నిర్వహించడం జరిగింది మొదట డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు సమర్పించరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రఘునాథ్ మరియు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత అయిన కజ్జర్ల ప్రాథమిక పాఠశాల పిఎస్ హెచ్ఎం కొమ్ము జ్యోతి నీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు

# డీజే వాహనాలను సిజ్ చేసిన పోలీస్ అధికారులు

**- డిజె లు సీజ్ చేసి కేసు నమోదు : రూరల్ సిఐ కె ఫణిదర్**

తలమడుగు సెప్టెంబర్ 06( నిజం చెపుతాం ప్రతినిధి ): సుప్రీంకోర్టు నియమ నిబంధనకు లోబడి సౌండ్ బాక్సను ఏర్పాటు చేయాలని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపారు శుక్రవారం తలమడుగు మండలం సుంకిడి గ్రామం నందు మహారాష్ట్ర నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చేలా డీజే తీసుకువచ్చి అదేవిధంగా లేజర్ లైట్లను ఏర్పాటు చేసిన డీజే ను మరియు వాహనాన్ని సీజ్ చేసి తలమడుగు పోలీస్ స్టేషన్



నందు కేసు నమోదు చేయడం జరిగిందని అదే విధంగా కోడద్ గ్రామం నందు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ శబ్దం వచ్చేలా ఎక్కువ బాక్సులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగినందుకుగాను డీజే యజమానులు మరియు ఆపరేటర్ల పై రెండు గ్రామాలలో రెండు కేసులు నమోదు చేసినట్టు తెలిపారుగణపతి మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని అతిక్రమించిన వారి పై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తలమడుగు ఎస్ఐ డి రాధిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా తీసిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 06 (నిజం చెపుతా%శీ%) ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేరడిగొండ నుండి బయలుదేరి ఆదిలాబాద్ పట్టణంలోని అయ్యప్ప గణేష్ మండలి వారు నిర్వహించిన లక్కీ డ్రా తీయడానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని ఆహ్వానించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముందుగా గణనాథుడిని దర్శించుకొని అనంతరం ప్రజల ముందర పిల్లలతో లక్కీ డ్రా చీటీలను తీసి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిగా స్కూటీ గెలిచిన ఉదయ్ గారికి



స్వయంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి గెలిచిన ఉదయ్ గారికి సన్మానించి బహుమతిగా గెలిచిన స్కూటీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ లక్కీ డ్రా అనేది అదృష్టానికి సంబంధించి ఉంటుందని బహుమతి దక్కని వారు నిరాశ చెందొద్దని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేత!!

జన్నారం,సెప్టెంబర్ 06,(నిజం చెపుతాం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని సోనాపూర్ తండా కి చెందిన బాణావత్ బిక్కు(24) ఆదివారం రోజున హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదానికి గురై చనిపోగా విషయం తెలుసుకున్న మంచిర్యాల జిల్లా లంబాడా జేఏసి ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా జేఏసి ప్రెసిడెంట్ భూక్య గోపాల్ సింగ్,ప్రధాన కార్యదర్శి బాణావత్ రాములు నాయక్,గౌరవ అధ్యక్షులు ఆజ్మీర రాజు నాయక్,లకావత్ రాజు నాయక్,బంగారుతండా మాజీ సర్పంచ్ లకావత్ తిరుపతి,కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల నాయకులు బోడ రవి నాయక్,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి



కిరణ్,జరుపుల సజన్ నాయక్,బోడ జయరాం,భూక్య ధర్మ,రాథోడ్ గోపాల్,రాథోడ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోనాల లో పశు వైద్యశాలని సందర్శించిన ఏఐసీసీ రాష్ట్ర విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ తుల అరుణ్

సోనాల సెప్టెంబర్ 06,(నిజం చెపుతాం) సోనాల మండల కేంద్రంలోని పశు వైద్యశాల ను తుల అరుణ్ మరియు కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. తుల అరుణ్ శనివారం మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు లోకల్ నాయకులు గత పది సంవత్సరాలుగా అట్టి భవనాన్ని పట్టించుకోకుండా కనీసం మరమ్మత్తులు చేయకుండా థిలావస్థకి తీసుకొచ్చారాని తెలిపారు .దానితో పాటు అందులో రెగ్యులర్ డాక్టర్ లేదు అన్న సమస్యను తెలుసుకుని వెంటనే జిల్లా డిస్టిక్ ఆఫీసర్ రామారావు తో మాట్లాడటం జరిగింది. వారు స్పందిస్తూ త్వరలోనే వెటర్నరీ అసిస్టెంట్ పోస్ట్ వెంటనే భర్తీ చేస్తామనితెలిపారు.దానితోపాటు రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ స్టాఫ్ లేనందున ఇట్టి సమస్యపై కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే రెగ్యులర్ పోస్టు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు దానితో పాటు నూతన భవనం కోసం పశు సంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకాటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి నూతన భవనం మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం



ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్, పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, బీసీ సెల్ అధ్యక్షులు జూంగాల భోజన్న మాజీ సర్పంచ్ వినోద్, అమృత్ రావ్, సుదర్శన్,హేమనరావ్, మహేందర్, జాకెష్, కొడప ప్రభాకర్,చెట్లపెల్లి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తా





**- భారీ వర్షాలతో తెగిన దేవాపూర్ బ్రిడ్జి పరిశీలన**
**- తాత్కాలికంగా మొర్రం వేయించిన ఎమ్మెల్యే**
**- పల్లీబి లో గణేష్ మండపలను సందర్శించి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే**

తలమడుగు సెప్టెంబర్ 06( నిజం చెపుతాం ప్రతినిధి ): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న దేవపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో గల బ్రిడ్జి తెగిపోయింది తెగిపోయిన రోడ్డుకు తాత్కాలికంగా మొరం వేయించారు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని నూతన బ్రిడ్జ్ మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు అనంతరం పల్లి బి గ్రామంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు శనివారం రోజున గణేష్ మండపాన్ని సందర్శించారు ఎమ్మెల్యే ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పటాసులు పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు గ్రామస్తులు గ్రామంలో గల శబరిమాత ఆశ్రమాన్ని సందర్శించి పూజలు చేశారు అనంతరం గ్రామం లో గల గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులతో ముచ్చటించారు గ్రామానికి విచ్చేసిన విచ్చేసిన ఎమ్మెల్యే కు మండప నిర్వహకులు యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు వీరితో పాటు మండల కన్వీనర్ వెంకటేష్ మాజీ సర్పంచ్ అబ్దుల్లా అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ యువ నాయకులు అభిరాం రెడ్డి కేదారేశ్వర్ రెడ్డి గంగాధర్ సుదర్శన్ రెడ్డి రవికాంత్ ప్రకాష్ రెడ్డి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ టీచర్ అవార్డు

నేరడిగొండ సెప్టెంబర్ 06(నిజం చెపుతాం )నేరడిగొండ మండలం ఇస్పూర్ గ్రామానికి చెందిన పేలియా అనిత ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే పాయల్ శంకర్ చేతుల మీదుగా ఉత్తమ టీచర్ అవార్డు తీసుకున్నారు రెయిన్బో పాఠశాలలో టీచర్ గా పని చేస్తున్నారు. వారికీ జిల్లా స్థాయి ఉత్తమ టీచర్ అవార్డు రావడం పట్ల మథుర లాభానా సమాజ్ జిల్లా అధ్యక్షుడు సాబ్లే అమర్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి ఉత్తమ అవార్డు రావడం చాలా గర్వాంగా ఉందని అన్నారు వారిని చూసి సమాజం మండల ప్రజలు ఎంతో గర్విస్తున్నారని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జన్నారం,సెప్టెంబర్ 06,(నిజం చెపుతాం ప్రతినిధి) శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై వ్యక్తి మృతిచెందిన ఘటన జన్నారంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శుక్రవారం రాత్రి సమయంలో బీర్పూర్ గ్రామానికి చెందిన పూడూరి నరేష్ , పూడూరి విష్ణు వర్ధన్ అనే ఇద్దరూ బాదంపల్లి లోని వారి అక్క ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బాదంపల్లి నుండి ధర్మారం మధ్యలో రాత్రి 11:30 సమయంలో బైక్ నడుపుతున్న పూడూరి నరేష్ అతివేగంగా మరియు అజాగ్రత్తగా బైక్ నడపడం వల్ల బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలో పడి బైక్ నడుపుతున్న నరేష్ కి తలపై బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.వెనకాల కూర్చున్న విష్ణువర్ధన్ కు తీవ్ర గాయాలవ్వగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇట్టి విషయంపై పూడూరి నరేష్ తండ్రి పూడూరి గంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై తెలిపారు.





# వాగు ధాటి వైద్య సేవలు అందించిన డాక్టర్లు



నేరడిగొండ సెప్టెంబర్ 06(నిజం చెపుతాం )నేరడిగొండ మండలం లోని నాగమల్యాల పిచేర గోవిందాపూర్ గ్రామాల్లో శనివారం పీ హెచ్ సీ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వాయించారు ఆయా గ్రామాలకు వేళ్లే మార్గంలో వాగు పొంగి ప్రవహిస్తున్నప్పటికీ వాగు లెక్క చేయకుండా వాగు దాటి ప్రజలకు వైద్యం అందించారు తీవ్ర జరాలతో బాధపడుతున్న వారిని రిమ్స్ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు %ఎజూ% పవర్ రవీందర్ తెలిపారు%నూ% సంతోష్. %నూ% శ్రీనివాస్ రెడ్డి. సుమ. కౌసల్య పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల



తలమడుగు సెప్టెంబర్ 06 ( నిజం చెపుతాం ప్రతినిధి ): జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యం లో తలమడుగు మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లో శనివారం మండల డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ను విడుదల చేశారు ఎంపీడీఓ శంకర్ ఆయా గ్రామ పంచాయతీ వారీగా గ్రామ పంచాయతీ కార్యాలయం నందు డ్రాఫ్ట్ ఓటర్ల లిస్ట్ ను ప్రచురించడం జరుగుతుంది అని ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులను వెంటనే సంప్రదించాలని వారు తెలిపారు వీరి వెంట ఎంపీవో వినోద్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ నగేష్ జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రాంబల్ నాయక్ హౌస్ అరెస్ట్...

**- మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డిని అడ్డుకుంటారని లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు ముందస్తు అరెస్టు.**



కేశంపేట సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం) షాద్ నగర్ నియోజకవర్గం లో మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాడానికి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నచరుడైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సుప్రీం కోర్టులో కేసును వేయడంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటారని అనుమానంతో ఈరోజు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ ని హౌస్ అరెస్ట్ చేసిన కేశంపేట పోలీసులు. అలాగే లంబాడి హక్కుల పోరాట సమితి షాద్ నగర్ నియోజకవర్గం లోని నాయకులను అరెస్టు చేయడం జరిగినది. తక్షణమే అరెస్టు చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్న. మంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టు చేయడం ఇది ప్రజాస్వామ్యానికి చేటు ప్రశ్నించే హక్కు లేదా మంత్రిని వినతి పత్రాలు ఈయడానికి కూడా లంబాడీలు పనికిరా ? ఎందుకంత హడావుడి మంత్రి ప్రజల మనిషి కారా? ప్రజలను కలవర! లక్షణ మే అరెస్ట్ చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# లంగర్ హౌస్ శ్రీ హనుమాన్ టెంపుల్ లడ్డువేలం 2 లక్షల 61 వేలు

గండిపేట్, సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ శ్రీ హనుమాన్ టెంపుల్ గణేష్ మండపంలో లడ్డు వేలంలో చంద్రకాంత్ అగర్వాల్ రెండు లక్షల అరవై ఒక్క వేల రూపాయలతో కైవసం చేసుకున్నాడు. ఈ లడ్డును వరుసగా నాలుగవ సారి వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ వేలం కార్యక్రమంలో హైదరాబాద్ బిజెపి పార్లమెంటు కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు నాగేందర్ ప్రకాష్ రెడ్డి, స్థానిక నాయకులతో పాటు యువకులు పాల్గొన్నారు. కాగా లంగర్ హౌస్ లోని గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో స్వాగత వేదికలను ఏర్పాటు చేసి, వచ్చిన గణనాథులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# బంగారుగడ్డ గణనాథుని వద్ద లడ్డును కైవసం చేసుకున్న స్థానిక మాజీ కౌన్సిలర్

**- ఎండి బాబా షరీఫ్**





చౌటుప్పల్,సెప్టెంబర్6 నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 20వ వార్డు,బంగారుగడ్డ రోడ్ నెంబర్ 13 లో ప్రతిష్టించిన వినాయకుని వద్ద అత్యంత నియమ,నిష్టలతో పూజలందుకున్న లడ్డు ను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించగా,స్థానిక మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ లడ్డు వేలం పాటలో పాల్గొని,15016/- రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు.అదేవిధంగా నవరాత్రుల్లో గణనాథుని వద్ద పూజలందుకున్న పండ్లను మలిగే మహేష్-మమత దంపతులు దక్కించుకోగా,స్వామి వారి శాలువా,పంచెను 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉడుగు వెంకటేష్-ధనలక్ష్మి దంపతులు సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలలో నిష్టగా పూజింపబడిన లడ్డును వేలంపాటలో దక్కించుకున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.మునుముందు కూడా తన సహాయ సహకారాలు కమిటీ సభ్యులకు అందిస్తానని తెలిపారు.కుల మతాలకతీతంగా లడ్డును కైవసం చేసుకున్న మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్ ను కమిటీ సభ్యులు పూలమాలతో ఘనంగా సన్మానించి,లడ్డును వారికి అందజేశారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కోసం జరిగిన శోభాయాత్ర 20వ వార్డు వీధుల గుండా ప్రయాణిస్తూ డిజె పాటల మధ్య గణనాథుని ఊరేగిస్తూ మహిళలు,వార్డు ప్రజలు,యువతీ యువకులు నృత్యాలు చేస్తూ ఘనంగా గణనాథునికి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో గల్లీ కా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉడుగు శ్రీశైలం గౌడ్,వెంకటేష్ గౌడ్,మలిగే మహేష్,పాత్రికేయులు కూచిమల్ల భగవంత్,వట్టికోటి సాయి,బత్తుల గౌడ్,బత్తుల సాయి గౌడ్,ఉడుగు సాయి గౌడ్,కూచిమల్ల సాయి చరణ్,కరంటోతు బన్నీ,వివేక్, మరియు యువతులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**- జి.వెంకట్రాం రెడ్డి**



చౌటుప్పల్,సెప్టెంబర్6(నిజం చెపుతాం): గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌటుప్పల్ మండల పరిధిలోని పెద్ద కొండూరు చెరువును శనివారం రోజున గణనాథులను నిమజ్జనం చేయడానికి వస్తున్న భక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి తెలిపారు.క్రేన్ సహాయంతో జరుగుతున్న గణేష్ నిమజ్జనం సేవలను పరిశీలించారు . చెరువు దగ్గర సమయాన్ని కేటాయించి సంబంధిత అధికారులతో కలిసి అన్ని సౌకర్యాలు,సౌలభ్యంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పోలీసులు,మున్సిపల్ కార్మికులు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# గణపతి లడ్డును రూ. 1,26,116 కైవసం చేసుకున్న గుర్రం రమాశంకర్



చౌటుప్పల్, సెప్టెంబర్6 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధి కొయ్యలగూడెం గ్రామ పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామివారి లడ్డు వేలం కార్యక్రమం కమిటీ అధ్యక్షులు నామని నరేష్ నిర్వహించారు.వేలంలో 1,26,116రూ.గుర్రం రమాశంకర్ లడ్డు వేలంలో పాల్గొని కైవసం చేసుకున్నారు.స్వామివారి శాలువ 15,116రూ బీనపెల్లి కులశేఖర్ కైవసం చేసుకున్నారు.వేలంలో పాల్గొని కైవసం చేసుకున్న వారికి కమిటీ అధ్యక్షులు నామని నరేష్ శాలువతో సత్కరించి లడ్డు, శాలువాను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అప్పం ప్రేమ్ కుమార్,కోశాధికారి గంజి శేఖర్,సహాయ కార్యదర్శి పాలాది పాండురంగం,సభ్యులు జే.రాఘవేంద్ర,జి.శ్రీనివాస్, వి.సతీష్,కే.శ్రీనివాస్,బి. గిరీష్,కే.పాండు,వి. సురేందర్,పి.శివ,పి.శ్రీనివాస్,ఎస్. కుమారస్వామి,ఆర్. వెంకటేష్,వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ హై స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




చౌటుప్పల్,సెప్టెంబర్6నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులను ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.పిల్లలకు మంచి విద్య బోధించారు.ఒక్కరోజు ఉపాధ్యాయులని ట్రినిటీ హైస్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ స్వపరి పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేయడం,వారికి అనుబవపూర్వకంగా తెలుస్తుందని మరియు వారి విజ్ఞానం ఏకాగ్రత పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణరావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించి తక్షణం రైతులకు సరిపడా యూరియాను అందించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 06(నిజం చెపుతాం) సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యూరియా కొరతను నివారించి తక్షణమే రైతులకు సరిపడు యూరియాను అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు.శనివారం భువనగిరి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆఫీసు ముందు రైతులకు సరిపడును అందించాలని ధర్నా నిర్వహించిన అనంతరం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డికి మెమోరండం ఇచ్చినారు.అనంతరం ధర్నాను ఉద్దేశించి నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...ప్రభుత్వాలు వానాకాలపు పంటకు ముందే వివిధ రకాల ఎరువులు అవసరాన్ని బట్టి తెప్పించుకొని ఎందుకు నిలువ చేసుకోలేదని ప్రశ్నించారు.భువనగిరి మండలం,పట్టణంలో 28 వేల పైగా ఎకరాల భూమిలో 21 వేల ఎకరాల భూమిలో వరి,మిగతా 8 ఎకరాలలో పత్తి,కంది తోపాటు ఇతర పంటలకు సాగు చేసినారని ఈ సాగు చేసిన పంటలకు 2000 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటికీ 1400 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని మిగతా యూరియా ఎప్పుడొస్తదో రైతుల బాధలు ఎప్పుడు తీరుతాయో అని అన్నారు.కేంద్రప్రభుత్వం నుండి యూరియా రాష్ట్రానికి తీసుకురావడంలో బిజెపి మంత్రులు,ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేటు డీలర్లకు ఎట్లా అందిస్తున్నారని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు.ప్రైవేటు డీలర్లు ఒక్కొక్క యూరియా బస్తా పైన రెండు లేదా మూడు వందల రూపాయలకు పైగా అదనంగా తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని,అధిక డబ్బులు తీసుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోని,వారి లైసెన్సులు రద్దు చేయాలని,రైతులకు సరిపడు యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మాయ కృష్ణ,బోలగాని జయరాములు,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు,సిపిఎం పట్టణ,మండల కార్యదర్శివర్గ సభ్యులు వనం రాజు,బందెల ఎల్లయ్య,కొండ అశోక్,కమిటీ సభ్యులు పర్వతి బాలకృష్ణ,వల్దాస్ అంజయ్య,బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్,నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్ధిరాజు,నాయకులు కొత్త లక్ష్మయ్య,వల్దాసు వెంకటేష్,గాదే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం





చౌటుప్పల్,సెప్టెంబర్6 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు పూజా కార్యక్రమాలు విగ్రహ దాత మల్కాజ్గిరి బాబు మరియు సంఘం సీనియర్ సభ్యులు పబ్బు రాజు గౌడ్,బుర్ర ముత్యాలు గౌడ్,నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్,ఉపాధ్యక్షులు రాచర్ల ఈశ్వర్,కార్యవర్గ సభ్యులు కంచర్ల మధుసూదన్ రెడ్డి, సీనియర్ సభ్యులు అత్తపురం భూపాల్ రెడ్డి,మేకల ప్రభాకర్ రెడ్డి, మునుకుంట్ల నరసింహ గౌడ్,ఉడుగు ఐలయ్య,పబ్బు శ్రీనివాస్ గౌడ్,కలగొని అంజయ్య గౌడ్,దేవరబోయిన దామోదర్,బొంతల రఘుపతి,ఈడుదల సుల్తాన్,మొగిలి మహేందర్ రెడ్డి,ఈడుదుల సురేష్,వెంకట్ చారి,నెల్లికంటి హరి ప్రసాద్, వినయ్ గౌడ్,మురళి యాదవ్,బుర్ర శివకుమార్,దౌడీ లింగస్వామి,గుండ్ల లింగస్వామి,బుర్ర విజయ్, చందుపట్ల సాయి నేత, శివకుమార్,శ్రీకాంత్ మరియు భారీగా గ్రామ ప్రజలు ఝ

# గణపతి మండపం వద్ద సామూహిక కుంకుమార్చన కార్యక్రమం



రాజపేట,సెప్టెంబర్ 6(నిజంచెపుతాం) వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ని పాముకుంట గ్రామంలోచత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద 11వ రోజు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని పూజారి తిరునహరి నరేష్ పంతులు ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీటీసీ జడ్పీటిసి ఓటర్ల జాబితా ప్రదర్శన

అడవిదేవులపల్లి:సెప్టెంబర్ 06(నిజం న్యూస్) తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం శనివారం ఎంపీటీసీలు,జడ్పీటీసీ యెక్క పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పబ్లికేషన్ చెయ్యడం జరిగిందని,ఎంపీడీవో మాతంగి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని,5 ఎంపీటీసీలు,1 జడ్పీటీసీ,14 వేల ఓటర్లు,26 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిని పరిశీలించి,2025 సెప్టెంబర్ 06 నుండి 2025 సెప్టెంబర్ 08 వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎండి మోసిబిన్



మహమ్మద్,ఏపీఓ సూరా నాయక్,పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీనివాస్,ఇంచార్జ్ ఈసీ రాధ,టిఏ వినోద్,జూనియర్ అసిస్టెంట్ శంకర చారి,తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ లు మధు,హరి,మగ్త, చిన్న,రామ్మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని నిమజ్జనంలో దైద రవీందర్

**- నియోజకవర్గం ప్రజలకు విఙ్నేశ్వర ఆశీస్సులు ఉండాలి**

నకిరేకల్ సెప్టెంబర్ 6 ( నిజం చెపుతాం) శనివారం చీమల గడ్డ నందు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహ పూజ కార్యక్రమంలో పాల్గొని నిమజ్జనం సందర్భంగా వినాయకుడి తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సందర్భంలో విగ్నేశ్వర స్వామి ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గమైన రావన్నపేట చిట్యాల నార్కట్పల్లి కట్టంగూర్ కేతపల్లి నకిరేకల్ అన్ని వర్గాల ప్రజలకు ఆ దేవుని ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ కలగాలని మనస్ఫూర్తిగా విగ్నేశ్వరుని



ప్రార్థించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి దైద రవీందర్

# ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు...పల్లె పల్లెకు బీజేపీ

యాదగిరిగుట్ట, సెప్టెంబర్6 (నిజంచెపుతాం)మండలం బాహుపేట గ్రామంలో శనివారం (పల్లె పల్లెకు)బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని బూత్ అధ్యక్షుడు పంజాల గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని,రైతులకు పసల్ భీమా పథకాన్ని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం రేషన్ షాపులు, వినాయకుని మండపాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంటిపల్లి సత్యనారాయణ,మండల ప్రధాన



కార్యదర్శి దేవరకొండ నారాయణ,ఉపాధ్యక్షులు కొత్తపల్లి రమేష్, సీనియరు నాయకులు పోశెట్టి,సంతోష్,మహేష్,భాస్కర్, రాజు,స్వామి గౌడ్, చెన్నూరు మధు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం)శనివారం పెద్దమందడి మండలం వెల్టూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా తనిఖీ చేశారు.జ్వరాలతో వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని, ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తె రక్త నమినాను ఎలిజా పరీక్షకు పోయించాలని వైద్యులను ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలోనే రోగాన్ని గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించవచ్చు. జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, కే.జి.బి.వి లు, అన్ని వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతి రోజు కొన్ని పాఠశాలల చొప్పున అందరికీ ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది లేదా మరేదైనా సమస్యలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం, గర్భిణీలకు సమయానుసారం పరీక్షలు చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అసంఘటిత కార్మికులు ఈ శ్రమ కార్డును కలిగి ఉండాలి..



**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య. రఘు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం)జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీమతి వి.రజని ఆదేశాలను సారం శనివారం వనపర్తి జిల్లాలో బిల్డింగ్, కాంట్రాక్ట్, అన్-ఆర్గనైజ్డ్ సెక్టార్లో పనిచేసే శ్రామికులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. అన్-ఆర్గనైజ్డ్ సెక్టార్లో పనిచేసే కార్మికులు ప్రభుత్వం వద్ద నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్, విద్యా సహాయం, ప్రసవ సాయం, మరణ సహాయం వంటి పథకాలకు అర్హత పొందడానికి మరియు



కార్మికుల హక్కుల రక్షణ కనీస వేతనం, సేఫ్టీ నిబంధనలు, లీగల్ హక్కులు పొందడానికి ప్రూఫ్గా ఉ వ యెాగ వ డు తుందా ని. తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వల్లభ నగర్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సాధించాలని అన్నారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. మోటార్ వెహికల్ యాక్సిడెంట్ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. ఈ చట్ట%శీ% ప్రకారం ఎవరైనా వాహనాలు నడిపితే 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష తల్లిదండ్రులకు విధించబడుతుంది అని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు నీతి కథలను బోధించారు. విద్యార్థులు క్రమంగా పుస్తక పఠనం చేయాలని సూచించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





రేవల్లి మండలం రిపోర్టర్ సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా రేవల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాయి మల్లేష్ తల్లి చనిపోయిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బీఆర్ఎస్ పార్టీ అండదండాలు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని మాజీ మంత్రి గుర్తు చేశారు.అదే గ్రామానికి చెందిన మ్యాదరమోని నరసింహ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులైన ఎండీ యూసుఫ్ ఆరోగ్యం, అలాగే అంకూరి బాచి భార్య బాలకిష్టమ్మ ఆరోగ్యం బాగోలేదని తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబాలకు మనోధైర్యం తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మాజీ జడ్పీటీసీ బీమయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, మాజీ కోప్షన్ ఎండ్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# విద్యా నాణ్యత పెంచినప్పుడే విద్యార్థులకు మేలు





**- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం)విద్యా నాణ్యత పెంచినప్పుడే విద్యార్థులకు మేలు జరుగుతుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని హన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా మరియు ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విషయాలపైన విద్యార్థులకు ఆసక్తి కలిగించడం తో పాటు వినూత్న బోధనా పద్ధతులను ప్రోత్సాహించాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి మరియు పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గం లోని ప్రతి పాఠశాలలో శతశాతం ఫలితాలు సాధించాలని అలాగే మీమీ పాఠశాలల నుంచి కనీసం ఒక్కరైనా మన మహబూబ్ నగర్ లోని ఐఐఐటి కళాశాలలో సీటు సంపాదించాలని ఆయన చెప్పారు. మన మహబూబ్ నగర్ లో ఉన్న ఐఐఐటి కళాశాల లో మన పిల్లలు చేరి వారు ప్రయోజకులు అయితే మన మహబూబ్ నగర్ ప్రతిష్ట మరింత పెరుగుతుంది అని అన్నారు. మన నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ఐఐఐటి కళాశాలలో సీటు సాధిస్తారనే నమ్మకం విశ్వాసం నాకు ఉందని, మీరు నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదువుకోవాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, చెన్నయ్య, సుధాకర్, వెంకటయ్య, షబ్బీర్ హుసేన్, బొట్టు శ్రీను, శ్రీను, కేశవులు, తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎంఇఓ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు

**- పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**- ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇన్చర్జ్ సత్యశీలారెడ్డి ఆధ్వర్యంలో**

రేవల్లి మండలం రిపోర్టర్ సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం)ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ చేస్తున్న పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షించి రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన 15 మంది టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇన్చర్జ్ సత్యశీలారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో



దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నామని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అందరితో కలిసి పనిచేయాలని ఇష్టంతో కాంగ్రెస్ పార్టీ లో చేరినట్టు వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు వేణు, చెన్నకేశవులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# 1,50,116/- అత్యధిక ధర పలికిన గణనాథుని లడ్డు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం) కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో పవర్ ఫుల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుని లడ్డు వేలంలో గ్రామానికి చెందిన కావలి ప్రవీణ్ రూ. 1,50,116 = 00 దక్కించుకున్నారు వేలం పాట పోటాపోటీగా సాగింది అనంతరం వినాయకుని శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో పవర్ ఫుల్ యూత్ ఫ్రెండ్స్ సభ్యులు జి.శివ, ఎం. సురేష్, కురుమూర్తి, శ్రీకాంత్ శెట్టి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కటకం నరేంద్రాచారి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం) గోపాల్ పేట్ మండలంలోని ఏదుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆంగ్ల ఉపాధ్యాయుడి గా విధులు నిర్వహిస్తున్న కటకం నరేంద్రా చారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. దీంతో ఆయనకు కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణాచారి, సహ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, శ్రీనివాసులు,తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.



# నిమర్జనం వేడుకల్లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ జిల్లా ఎస్పీ జానకి







జడ్చర్ల సెప్టెంబర్6, (నిజం చెపుతాం) జడ్చర్ల గణనాథుని నిమర్జ నోత్సవంలో పాల్గొన ఎంపి డికె అరుణ జిల్లాఎస్పీ జానకి కమిటీ అధ్యక్షులు అఖిల్ రెడ్డి నేతాజీ చౌరస్తా లో జరుగుతున్నగణనాథుని నవరాత్రుల పూజల అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని నిమర్జనానికి తరలివస్తున్న ఘననాథులకు స్వాగతం పలుకుతూ పట్టణ ప్రజలందరికీ శు భాకాంక్షలు తలియజేస్తూ నిమర్జనం కార్యక్రమంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులందరికీ తెలియజేశారు, ఈ కార్యక్రమం లో జడ్చర్ల ఉత్సవ కమిటీ అధ్యక్షులు అఖిల్ రెడ్డి, జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళా సంఘం అధ్యక్షురాలు, దొరపల్లి లక్ష్మీ రవీందర్ కౌన్సిలర్స్ కాటమోని దేవ , కావలి శ్రీశైలమ్మ నరసింహులు, గణేష్ ఉత్సవాల కమిటీ అధ్యకులు కావలి నరసింహ , అమర్నాథ్ గౌడ్, గంట వంశీధర్ రెడ్డి, అనిల్ రెడ్డి, వంశీ దారి, నీరడి శివకుమార్, బాలు, రవీందర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతున్నాం..

**- గత పాలకులు రాష్ట్రం పై 8.19 లక్షల కోట్ల అప్పులు పెట్టారు**

**- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం)ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా .. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం - రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదు - పార్టీలకతీతంగా అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్ళు మంజూరు చేయడం జరిగింది - రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,గత పాలకులు 10 సంవత్సరాల్లో 8.19 లక్షల కోట్ల అప్పు భారం చేసి వెళ్లినప్పటికీ ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ ను నెరవేర్చుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తుది మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం పైన ఇన్ని అప్పులు ఉన్నా ప్రతి నెల చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు.ప్రజల దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం అసలు ప్రభుత్వం అంటే ఇలా ఉండాలి అని ప్రజల చేత శభాస్ అని మెప్పులు పొందుతున్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండరు, రూ. 21 వేల కోట్లతో రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణ మాఫీ, గత ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకు 10 వేల చొప్పున రైతు భరోసా ఇస్తే ఈ ప్రభుత్వం 12 వేల చొప్పున ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం వారి వేస్తే ఉరి అని అంటే ఈ ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో కొత్తగా 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు పాత రేషన్ కార్డుల్లో పెళ్ళైన, పుట్టిన వారి పేర్లు కొత్తగా చేర్చడం జరిగిందన్నారు. గత పాలకులు పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని, కనీసం సంవత్సరానికి 2 లక్షల ఇల్లు కట్టిన ఐదు సంవత్సరాల్లో 10 లక్షల ఇళ్లు కట్టేవారని కానీ వారికి పేదల సంక్షేమం కంటే కమిషన్లే ముఖ్యమని కాళేశ్వరం కట్టారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విహెచ్పి ఆధ్వర్యంలో వినాయక నిమర్జ నోత్సవాలు

**- వేడుకల్లో పాల్గొని గణనాధులను దర్శించుకున్న బీజేపీ జాతీయ ఉ పాధ్యక్షురాలు ఎంపీ డీకే. అరుణ**









జడ్చర్ల సెప్టెంబర్ 6, (నిజం చెపుతాం)ఎంపీఅరుణమ్మ కు స్వాగతం పలికిన విశ్వహిందూ పరిషత్ నేతలు, స్థానిక బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలునగర నలు మూలల నుంచి నేతాజీ చౌక్ మీదుగా నిమజ్జనానికి భారీగాతరలి వెళ్లిన గణనాదులుస్పెషల్ అట్రాక్షన్ గా..- శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ సింధూర్ టీమ్ తో ఏర్పాటు చేసిన గణపతిని దర్శించుకున్న ఎంపీ డీకే. అరుణభక్తి పాటలు.. డీజే ఆటలు- వినాయకుల నిమర్జ నోత్సవాలలో భక్తుల పాటలు, యువకుల డీజే ఆటలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి దేవుని పూజలో నవరాత్రులు తరించడం అదృష్టం జడ్చర్ల ప్రజలందరిపై అ స్వామి వారి ఆశీస్సులు పాలమూరు ప్రజలందరి విఘ్నాలు తొలగించి.. విజయాలు ప్రసాదించు స్వామి-ప్రజలందరూ అందరు భక్తి శ్రద్దలతో నిమర్జ నోత్సవాలను జరుపుకున్నారు

# అసంఘటిత కార్మికులు ఈ శ్రమ కార్డును కలిగి ఉండాలి..

**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య. రఘు**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం) జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీమతి వి.రజని ఆదేశాలను సారం శనివారం వనపర్తి జిల్లాలో బిల్డింగ్, కాంట్రాక్ట్, అన్-ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో పనిచేసే శ్రామికులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. అన్-ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో పనిచేసే కార్మికులు ప్రభుత్వం వద్ద నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్, విద్యా సహాయం, ప్రసవ సాయం, మరణ సహాయం వంటి పథకాలకు అర్హత పొందడానికి మరియు కార్మికుల హక్కుల రక్షణ కనీస వేతనం, సేఫ్టీ నిబంధనలు, లీగల్ హక్కులు పొందడానికి ప్రూఫ్‌గా ఉ పయోగపడుతుందాని. తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వల్లభ నగర్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సాధించాలని అన్నారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. మోటార్ వెహికల్ యాక్సిడెంట్ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. ఈ చట్ట%శీ% ప్రకారం ఎవరైనా వాహనాలు నడిపితే 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష తల్లిదండ్రులకు విధించబడుతుంది అని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు నీతి కథలను బోధించారు. విద్యార్థులు క్రమంగా పుస్తక పఠనం చేయాలని సూచించారు.

# ఆర్ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 06 నిజం న్యూస్:విఘ్నేశుని నిమజ్జనం కోసం ఆర్ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. లడ్డు పి.కరుణాకర్ రెడ్డి, సాయిరాం ప్రింటింగ్ ప్రెస్ 60,116 కి లడ్డూను దక్కించుకున్నారు .ఈ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాల్గొన్నారు. డప్పులు, వాయిద్యాలతో ఊరేగింపు ఆర్ఎస్ ప్లాజా నుంచి ప్రారంభమైంది. కర్ణాటక నుంచి వచ్చిన మహిళ బ్యాండ్ చూపరులను ఆకర్షించాయి , మహిళలు, పిల్లలు కోలాటం నృత్యం, సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ ఊరేగింపు ప్రధాన వీధుల గుండా ప్రయాణించి మాకుల పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**%-%రాష్ట్ర ప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్**





తొర్రూరు సెప్టెంబర్ 06(నిజం చెప్పుతాం)వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని మాటేడు గ్రామంలోని ఆరోగ్య ఉ ప కేంద్రాన్ని డాక్టర్ రవీంద్రా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మాతా శిశు సంరక్షణకు చర్యలు, ప్రసవాలు, దీర్ఘకాలిక వ్యాధులకు అందిస్తున్న మందులు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తల పై ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్ తో కలిసి డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ....ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.నార్మల్ డెలివరీల బాధ్యత ఆశా వర్కర్లదేనని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గర్భిణుల వద్దకు వెళ్లి బలవర్ధకమైన ఆహారం తీసుకునేలా, సహజ కాన్పుకు ఫిజికల్ యాక్టివిటీస్‌పై అవగాహన కల్పించాలన్నారు.చిన్నారులు, గర్భిణీలకు టీకాలు అందించడం, అవసరమైన పరీక్షలు, ఎన్సీడీ కార్యక్రమాలు, టిబి, లెప్రసీ, పోలియోలపై స్థానికులకు అవగాహన కల్పించడం వంటివి విధిగా చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సుధీర్ రెడ్డి, వైద్యాధికారి నందనాదేవి, ఎం ఎల్ హెచ్ పి సాయికుమార్, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, సిహెచ్ఓ విద్యాసాగర్, సూపర్వైజర్లు జిలుకర రమేష్, కమల, ఏఎన్ఎం చంద్రకళ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ వేలము

జడ్చర్ల సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం ) జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని చికెన్/మటన్/చేపల షాపులనుండి వచ్చే వ్యర్థాలను తీసుకొనుటకు గాను ఆర్థిక సంవత్సరం 2024-2025 యొక్క గడువు తేది: 13.09.2025 ముగుస్తున్నంధున, ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు 2025-26 సంవత్సరమునకు ( తేధి14.09.2025 నుండి 13.09.2026 వరకు ) పురపాలక చట్టం-2019ను అనుసరించి

బహిరంగ వేలమును వేయుటకు అట్టి వేలంలో పాల్గొనదలచిన వారి నుండి ఫీజులు అనగా ధరఖాస్తు రుసుము రూ. 20,000/- (తిరిగి ఇవ్వబడనివి) మరియు డిపాజిట్ రుసుము రూ. 2,00,000/- వసూలు చేసుకొనుటకు గాను మరియు మున్సిపాలిటీ వారు తేది:11.09.2025 సోమవారం రోజు ఉదయం 11:00 గంటలకు కమిషనర్ గారి ఆధ్వర్యంలో బహిరంగ వేలము జరుపుటకు గాను ఈ క్రింధి విధముగా తేదీలను కరారు చేయనైనధి1. బహిరంగ వేలము ధరఖాస్తు ఫారం పొందుటకు ప్రారంబ తేది: 05.09.2025 ఉదయం 11.00 గంటల నుంచి 2. బహిరంగ వేలము ధరఖాస్తు ఫారం పొందుటకు చివరి తేది: 10.09.2025 సాయంత్రం 4.00 గంటల వరకు.3. బహిరంగ వేలము నిర్వహించు తేది: 11.09.2025 రోజున ఉదయం 11.00 గంటలకు బిడ్డర్ల సమక్షంలో జరుగును.కావున ఇట్టి సమాచారమును తమరికి తెలియజేయనైనది..

# గ్రామ పంచాయతీల వారీగా రైతులను గుర్తించి యూరియా పంపిణి

**-మండల వ్యవసాయ అధికారి రాంజీ**



బయ్యారం:సెప్టెంబర్. 06.(నిజం చెపుతాం)మండలంలో సాగు రైతులకు పట్టా పుస్తకం కలిగిన రైతులు తమ పట్టా పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు.శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎ ం ప ీ డ ీ ఓ విజయలక్ష్మి,ఆర్ఐ,ఎమ్ఆర్ఓ,ఏఈఓలు,పంచాయతీ సెక్రెటరీలకు యూరియా పంపిణీపై మిటింగ్ ఏర్పాటు చేసి యూరియా పంపిణిపై చర్చించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అధికారుల సమన్వయంతో రైతులకు యూరియా పంపిణీ చెయ్యడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రాంజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కౌలు రైతులు, పట్టా పాస్ పుస్తకం లేని రైతులు సంబంధిత రెవిన్యూ అధికారుల, మండల వ్యవసాయ విస్తరణ అధికారితో ధ్రువీకరణ పత్రం తీసుకొన్న సాగు రైతులకు యూరియా అందించడం జరుగుతుందని,మండలంలో రైతులు గమనించాలని అధికారులు కోరుతున్నారు.మండలంలో రైతులకు యూరియా ఏ గ్రామ,రెవిన్యూ,సొసైటీ పరిధిలో ఉన్న,వారికి గ్రామ,రెవిన్యూ పరిధిలోనే యూరియా ఆ ప్రాంతంలోనే పంపిణీ జరుగుతుందని,ఒక ప్రాంతంలో ఉన్నవారికి,మరో ప్రాంతంలో యూరియా అందుబాటులో ఉండదని,ఏ గ్రామం వారికీ ఆ గ్రామంలోనే అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు,రెవిన్యూ అధికారులు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 12 లక్షల రూపాయలతో తయారుచేసిన గజమాల



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 07 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈ రోజు గణపతి నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో స్వామి వారికి 500 రూపాయిలు 200 రూపాయలు 100 రూపాయిలు(12 లక్షలు రూపాయలు తో)కడియం గ్రామానికి చెందిన 10 మంది నిపుణులు సుమారు 12 మంది 12 గంటలు శ్రమించి గజమాలతయారుచేశారు. ఈ గజమాల ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

# కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం – దాతృత్వాన్ని చాటుకున్న సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 6..నిజం చెపుతాం న్యూస్...పెదపూడి సంపర గ్రామం నుండి హైదరాబాదు వలస వెళ్లి అపార్ట్మెంట్ వాచ్ మేన్ గా పనిచేస్తున్న చల్లపల్లి నాగేశ్వరరావు కుమారుడు చల్లపల్లి సతీష్ కేవలం 20 సంవత్సరాల వయసులోనే రెండు కిడ్నీలు పాడై వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటూ ఆర్థిక సాయం కోసం తమ సొంత ఊరైన సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులను ఆశ్రయించారు. దీనికి స్పందించిన సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు 1,61,162 రూపాయలు సేకరించి కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా బాధితుడు తండ్రికి అందజేసారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ షన్మోహన్ సంపర అసోసియేషన్ కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సతీష్ కు పదివేల రూపాయలు నగదును ఆయన వ్యక్తిగత సహాయంగా అందజేశారు. భాధితుడి ఆరోగ్యం తొందరగా కుదుటపడాలని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా సంపర ఎంప్లాయీస్ అసోసియేషన్ ఫౌండర్ కం చైర్మన్ వడ్డి వెంకటేశ్వర్లు,సభ్యుడు మల్లిపూడి శివప్రసాద్,వాడపర్తి తాతీలు, ఇతర సీ సభ్యులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కుందూరి వెంకట సుబ్బారావు, కొమ్మన శ్రీనివాసరావు,యానాల మౌళి తదితరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుని లడ్డు కైవసం చేసుకున్న మహేందర్ దంపతులు



శాలిగౌరారం సెప్టెంబర్ 6( నిజం చెపుతాం) తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామం లోని అభ్యుదయ యూత్ అధ్యక్షుడు గుండెబోయిన శంభు లింగం ఆధ్వర్యంలో 27వ గణపతి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా లడ్డు ను బండ గొర్ల మహేందర్ ఐశ్వర్య దంపతులు42116/ రూపాయలకు కైవసం చేసుకున్నారు వారికి కమిటీ తరపున ధన్యవాదాలు

# అక్రమ ఇసుకను తరలించడానికి పట్టుకున్న పోలీసులు



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 6 నిజం చెపుతాం న్యూస్ ( రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామం లో అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తుల్లో పట్టుకున్నారు వివరాల్లోకెళితే కృష్ణాజిల్లా జగ్గయ్యపేటకు చెందిన లంకల శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి అనే వ్యక్తి మైనింగ్ డిపార్ట్మెంట్ కి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి చెందిన దొంగ స్టాంపులు తయారుచేసి వాడితో దొంగ పత్రాలను చేసి ఇసుక అక్రమ రవాణా చేయడానికి వాటిని అక్రమంగా ఐతవరం గ్రామం నుండి వేపల సింగారం గ్రామానికి వారి యొక్క లారీ నందు తరలించగా హుజూర్నగర్ పోలీసు వారు పట్టుబడి చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి వారి నుండి నకిలీ స్టాంపులను నకిలీపాత్ర స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు ఆ వ్యక్తులను ఈరోజు హుజూర్నగర్ ఎస్సై మోహన్ బాబు రిమాండ్ కి తరలించడం జరిగినది

# జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు





కాకినాడ, సెప్టెంబర్ 6 (నిజం ప్రతినిధి):జిల్లాలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఈనెల 7న నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు పరీక్షల నిర్వహణపై శనివారం కాకినాడ కలెక్టరేట్ లో డీఆర్వో వెంకటరావు.. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, ప్రజారవాణా, ట్రెజరీ, విద్యుత్తు తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు, లైజనింగ్ అధికారులు హాజరైన సమావేశంలో పరీక్షా కేంద్రాలం, స్ట్రాంగ్ రూమ్, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్, చీఫ్ ఆఫీసర్లు నిర్వర్తించాల్సిన విధులు, 144 సెక్షన్ అమలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, స్టోరేజ్ పాయింట్ నుంచి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు స్ట్రాంగ్ రూమ్ తరలించడం వంటి అంశాలపై డీఆర్వో, ఎస్పీ డీఎస్పీ, ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు. ఈ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 7న జరిగే ఫారెస్ట్ ఆఫీసర్లు రిక్రూట్మెంట్ కు సంబంధించి జిల్లాలో 18 వేల మంది అభ్యర్థులు కోసం 26 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు ఉదయం 8:30 నుంచి 9:30 నిమిషాలకు వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడుతుందన్నారు. అదేవిధంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు పరీక్ష మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 వరకు జరుగుతుందన్నారు ఈ పరీక్షకు మధ్యాహ్నం 1:30 నిమిషాల నుంచి 2:30 నిమిషాల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడుతుందన్నారు. పరీక్షా సమయాని ముందు 15 నిమిషాలు గ్రేస్ పీరియడ్ లోపు అభ్యర్థులందరూ పరీక్షా కేంద్రం లోపలికి చేరుకోవాలని డీఆర్వో అభ్యర్థులకు సూచించారు. ఈ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరీక్షలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరవుతున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణపై లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమన్వయ లోపం లేకుండా అప్రమత్తతో వ్యవహరించాలన్నారు.పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలన్నారు. దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపులు అన్నిటిని మూసి వేయించాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులతో పాటు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రాల రూట్ లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష ముగిసిన అనంతరం మెటీరియల్ ను జిల్లా ఖజానా కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కి తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో ఎస్పీ డీఎస్పీ సత్యనారాయణ, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాస రావు, ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు జే.జయలక్ష్మి, జే. యశోద, ఆర్.సునీత, బి.విజయ నిర్మల ఇతర శాఖల అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో కలపాలని జేఏసీ, మోడరన్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 6..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో కాకినాడ జిల్లాలో కలపాలని జేఏసీ ఆధ్వర్యంలో మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యార్థులందరూ ముక్తకంఠంతో రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు మాట్లాడుతూ..... ప్రస్తుత జిల్లా కేంద్రం అమలాపురం వెళ్లాలంటే అనేక వ్యయ ప్రయాసలు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్య ఉద్యోగ, రవాణా సౌకర్యాల పరంగా కాకినాడ నగరం రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కో- కన్వీనర్ బి సిద్ధూ మాట్లాడుతూ.... ప్రముఖ విద్యాసంస్థలన్నీ కాకినాడలోనే ఉన్నాయని, ప్రజాభిప్రాయం,విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని రామచంద్రపురం నియోజవర్గాన్ని కాకినాడలో కలపాలని విజ్ఞప్తి చేశారు. మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి.రావు మాట్లాడుతూ.... ప్రజల అభీష్టం మేరకు రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మలపాటి సత్యనారాయణ, మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, జేఏసీ నాయకులు నారపురెడ్డి బలరాం, పాలపర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## - బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 6 :- బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, బీసీ కులాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.కాకినాడ నగర పర్యటంలో భాగంగా కాకినాడకి విచ్చేసిన శ్రీమతి రెడ్డి అనంత కుమారి కి శాసనసభ్యులు వనమాడి కొండబాబు తన క్యాంపు కార్యాలయం నందు సాలువ పుష్పగుచ్ఛ%శీ%తో స్వాగతం పలికారు.అనంతరం జగన్నాధపురం 18 వ డివిజన్ నందు నిర్వహిస్తున్న మహిళల ఉచిత కుట్టు మిషన్ శిబిరాన్ని సందర్శించి శిక్షణ పొందుతున్న స్థానిక మహిళలతో సమావేశమై వారి కుట్టిన వస్త్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, బీసీ కులాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని, వెనకబడిన వర్గాల మహిళల ఆర్థిక అభివృద్ధికి కుట్టు మిషన్ శిక్షణ తరగతులు నిర్వహించి వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందించి వారి కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించడం జరుగుతుందని, స్వయంసేవక సంఘాలకు రుణాలు మరియు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల అందించడం జరుగుతుందని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ వర్గాలకు ఆదరణ ద్వారా కులవృత్తి పరికరాలు అందించి వారి ఆర్థిక తోడ్పాటు కు కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ నిర్వీరం చేసి బీసీ కార్పొరేషన్ నిధులను దారి మళ్లించి వెనుకబడిన బీసీ వర్గాలను మోసగించారని, నేడు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో బీసీ వర్గాలకు అధిక నిధులు కేటాయించి, బీసీ కులాలను అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, బొడ్డు శివాజీ, నులుకుర్తి వెంకటేశ్వరరావు, మందాల గంగ సూర్యనారాయణ, కోపనాతి నాగ కుమారి, తుమ్మల సునీత, రిక్కా లక్ష్మి, వడిసెల దాలమ్మ, ఖండివిల్లి సుశీలమ్మ, కొల్లు కుమారి, బత్తిన ఉమా, దేవు జయలక్ష్మి, ముత్యాల రాణి, బుంగ నూకాలమ్మ, కారంపూడి స్వాతి, బుర్రా అప్పల నరసమ్మ, కుసుమ కుమారి, డబ్బీరు జగదాంబ, కంటిపూడి సీతామహాలక్ష్మి, పట్నాల రాఘవమ్మ, పల్లా లక్ష్మి, గూడాల సత్య దేవి, కోడూరి నీలిమ, తదితరులు పాల్గున్నారు.

# మధ్యంతర బెయిల్‌పై విడుదలైన ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

నిజం చెపుతాం న్యూస్ అనపర్తి సెప్టెంబర్07 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం:రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి మధ్యంతర బెయిల్‌పై విడుదలైన ఎంపీ మిథున్‌రెడ్డిని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికలిశారు. ఈ సందర్భంగా కలిసిన వారిలో మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు, చిర్ల జగ్గిరెడ్డి,అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి,అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ,అమలాపురం అసెంబ్లీ సమన్వయకర్త పినిపే శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

